తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
గురువారం
29 ఆగస్ట్ 2024
Follow :



## రేషన్ కార్డు లేకున్నా.. రుణాలు పొందిన వివరాల సేకరణ

**న్యాల్ కల్, ఆగస్టు 28, (జనం సాక్షి) :** జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండల వ్యవసాయ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. రేషన్ కార్డు లేకున్నా.. వ్యవసాయ భూములు కలిగి ఉండి, వివిధ బ్యాంకులో వ్యవసాయ రుణాలు పొందిన ఆయా కుటుంబాల వివరాలను మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ పర్యవేక్షణలో ఏఈఓ లు హీనా రాథోడ్, సమిత్ లు బుధవారం న్యాల్ కల్, రేజింతల్ గ్రామాల్లో వివరాలను సేకరించారు. రుణమాఫీకి సంబంధించి వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతుల వివరాలను ఆయా కుటుంబాల్లోని భార్య, భర్త ఆధార్ కార్డును యాప్ లో పొందుపరిచారు. ఈ మేరకు మండల కేంద్రమైన న్యాల్ కల్ లో 32, రేజింతల్ గ్రామంలో 35 కుటుంబాల వివరాలను సేకరించి యాప్ లో పొందుపరిచారు. ఈనెల 28న ప్రారంభమైన కార్యక్రమం సెప్టెంబర్ 4 వరకు కొనసాగా ఉందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ముందస్తుగా ప్రకటించిన తేదీలు, సమయానికి ఆయా గ్రామాలకు చెందిన ఏఈఓ లు వివరాలు సేకరించినున్నట్లు.. అందుకు గాను రేషన్ కార్డు లేకున్నా వ్యవసాయ రుణాలు పొందిన రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులకు సూచించారు.

# రుణమాఫీ అయిన రైతులందరికీ కొత్త రుణాలివ్వాలి

- మహిళా శక్తి పథకం కింద యూనిట్లు అన్నింటిని గ్రౌండ్ చేయాలి
- అన్ని పథకాల అమలుకు బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ లో భాగంగా రుణమాఫీ పొందిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బ్యాంక్ అధికారులను కోరారు. బుధవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏదైనా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతుల సమస్యను పరిష్కరించడం, ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు పొరపాట్లున్నట్లైతే సరియైన ధ్రువపత్రాలను తీసుకొని వాటిని సవరించి రైతులకు రుణమాఫీ వచ్చేలా చూడాలని సూచించారు . ముఖ్యంగా రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. రుణమాఫీ కి సంబంధించి రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇదివరకే (08542-241165) ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో భాగంగా బ్యాంకులు తగిన పాత్ర పోషించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లయితే వారు తిరిగి వారి డబ్బులను ఎలా పొందాలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకుగాను అన్ని నోటీసు బోర్డులలో అవసరమైన సమాచారాన్ని ఉంచాలని చెప్పారు. అంతేగాక ఎవరైనా ప్రజలు సైబర్ క్రైమ్ మోసానికి గురైనట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. మహిళా శక్తి పథకం కింద లబ్ధిదారులకు వీలైనంత త్వరగా బ్యాంకు అధికారులు రుణాలు అందించాలన్నారు. అలాగే ఆర్ శెట్టి కింద శిక్షణ పొందిన యువతకు సైతం రుణాలు ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకాల కింద నమోదయ్యే వారి శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ బాంకర్ల ను కోరారు. ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్, పిఎంఈజీపి కింద పెండింగ్లో ఉన్న రుణాలన్నింటిని సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని ఆమె తెలిపారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే అన్ని పథకాల కింద లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్ల ను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎల్ డి ఎం భాస్కర్, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి విష్ణువర్ధన్ ,ఐఓబి రీజినల్ మేనేజర్ చంద్రబోస్ ,ఆర్సెట్టి డైరెక్టర్ శ్రీనివాస్, ఏజీఎం బాలసుబ్రమణ్యం, ఏపీజీవీబీ గోపాల్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మురళీకృష్ణ, ఆర్బిఐ ఏజిఎం దేవజిత్ బారు, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముందుంటాం

**తపస్ సభ్యత్వ అభియాన్‌లో షేర్ కృష్ణారెడ్డి, నర్సప్ప**

**మద్దూరు, ఆగస్టు 28 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిరంతరం ముందుంటామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు నర్సప్ప అన్నారు. మద్దూరు మండలంలో జరిగిన సభ్యత్వ నమోదులో భాగంగా వారు ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు సత్వరం న్యాయం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో అదనపు విద్యాబోధకులను నియమించాలని, 317 జీవోలో మ్యూచువల్ ద్వారా వచ్చిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వంలో మద్దూరు, పల్లెర్ల, నందిపాడు, లక్కాయ పల్లి, చింతల్ దిన్నె, దోరేపల్లి, పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకట్రాంరెడ్డి, మల్లేష్, శేఖర్, రవీందర్ నాయక్, రాజశేఖర్, స్వప్న, బసంత్ రెడ్డి, రవికుమార్, ప్రణీత, హరిచందన, పావని, శ్రీలత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎం. విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా భూత్పూర్ పిఎసిఎస్ చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి బుధవారం చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

**మహబూబ్‌నగర్ (జనం సాక్షి)**

## జాతీయ క్రీడల దినోత్సవం ఫ్లెక్సీ విడుదల




**గద్వాలనడిగడ్డ (జనంసాక్షి) :** జాతీయ క్రీడల దినోత్సవం 2024ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఫ్లెక్స్‌ను విడుదల చేశారు. ఈ వేడుకలను హాకీ దిగ్గజం కీర్తిశేషులు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈనెల 29 న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 6.30 గంటలకు ఇండోర్ స్టేడియంలో మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం ఉదయం 6.40 గంటలకు రాష్ట్ర స్థాయి స్వర్ణ పతక విజేతలను సన్మానించనున్నారు. తదుపరి, ఉదయం 6.50 గంటలకు జాతీయ స్థాయి టేక్వాండో రిఫరీగా ఎంపికైన సభ్యునికి సన్మానం నిర్వహించనున్నారు.మరియు, ఉదయం 7.00 గంటలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ముగింపులో, ఉదయం 7.10 గంటలకు క్రీడా విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లాకు టిజియస్ పిడీసీఎల్‌యస్ ఈ కార్యాలయ నూతన భవనం

**డిస్ట్రిక్ స్టోర్ మంజూరుకు వినతి.. పోలేమాని క్రిష్ణ, జిల్లా విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్‌సి ఈ కార్యాలయ పర్యటనకు వచ్చిన విద్యుత్ శాఖ సియమ్‌డి ముషారఫ్ అలీకి జిల్లా కేంద్రంలో ఎస్‌సిఈ కార్యాలయ నూతన భవనం, డిస్ట్రిక్ స్టోర్ ఏర్పాటు చేయాలని జిల్లా విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘ అధ్యక్షుడు పోలేమాని కృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా సొంత భవనం లేదని, అదే ప్రాంగణంలో ఇతర భవనాన్ని వాడుకుంటున్నారని, అదేవిదంగా డిస్ట్రిక్ స్టోర్ లేనందువల్ల మెటీరియల్స్ కొరకు మహబూబ్ నగర్ కు వెళ్ళవలసి వస్తుందని వెంటనే ఎస్ ఈ కార్యాలయ నూతన భవనం, డిస్ట్రిక్ స్టోర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోలేమాని కృష్ణ, కాంట్రాక్టర్లు కతాల్, శ్రీకాంత్,మోదీన్, అశోక్ గౌడ్, పాషా, సూరి పాల్గొన్నారు.

# హాకీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

## వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, ఆగస్టు28 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని మేజర్ ధ్యాన్ చంద్ హాకీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం సాయంత్రం వనపర్తి పట్టణం బాలుర పాఠశాల వద్ద ఉన్న మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా భవనాన్ని పరిశీలించారు. భవనం మొత్తం కలియతిరిగి మంచి భవనాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదని యువజన క్రీడా శాఖ అధికారి సుధీర్ రెడ్డినీ ప్రశ్నించారు. భవనంలో కొన్ని మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు, బాడ్మింటన్ ఉడన్ కోర్టు, కిటికీ అద్దాలు మరమ్మతు చేయించాలని కలక్టర్ దృష్టికి తెచ్చారు.అనంతరం హాకీ అకాడమి క్రీడాకారులతో కలక్టర్ ముచ్చటించారు. అకాడమిలో వసతులు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంటది, ప్రతిరోజూ పాఠశాలలకు వెళుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా సామాగ్రి, ప్రహరీ గోడకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని యువజన సంక్షేమ అధికారిని ఆదేశించారు.

**విద్యార్థులతో సహా పంక్తి భోజనం**

బుధవారం సాయంత్రం చిట్యాల గ్రామ శివారులో ఉన్న జ్యోతిభా పులే బి.సి. సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల తరగతి గదులు, ఆహార నిల్వల గదిని సందర్శించారు. ఫుడ్ కమిటీ మానిటర్ లతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణం పై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. బాగా చదువుకోవాలని, తల్లి దండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్ రెడ్డి, బి.సి సంక్షేమశాఖ అధికారి సుబ్బారెడ్డి, పి. ఈ.టి సురేందర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గురువయ్య, డి.సి. ఒ మేఘా రావు విద్యార్థులు తదితరులు అన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్

## ప్రిన్సిపల్ వనిత



**కొండపాక ,ఆగస్టు 28 (జనం సాక్షి) :** కొండపాక మండలం కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జగదేవపూర్ బ్రాంచ్ లో (పాఠశాలలో) స్పాట్ అడ్మిషన్ జరుగుతుందని ప్రిన్సిపల్ వనిత బుధవారం తెలిపారు.ఖాళీగా ఉన్న కోర్సులు బైపిసి కి సంబంధించి నాలుగు సీట్లు, పిజిటి కి సంబంధించి తొమ్మిది సీట్లు ఖాళీ ఉన్నందున తేదీ 29 ఆగస్టు రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరన్నారు.స్పాట్ అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు పదవ తరగతి టిసి, బోనాఫైడ్, వర్జినల్ పదవ తరగతి మెమోతో పాటు ఆధార్ కార్డు తీసుకొని వచ్చి అడ్మిషన్ తీసుకోవాలని ప్రిన్సిపల్ వనిత తెలిపారు.

# మొదటి సంవత్సరం విద్యార్థులకు యుజిసి అటానమస్ విధి విధానాలపై అవగాహన

## కళాశాల చైర్మన్ కే ఎస్. రవికుమార్




**మహబూబ్‌నగర్ రూరల్ ఆగస్టు 28 (జనంసాక్షి) :** జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు యుజిసి అటానమస్ విధి విధానాల పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె పి ఎన్ సి ఇ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కళాశాల అటానమస్ సాధనలో కృషి చేసిన కళాశాల సిబ్బందినీ అభినందించారు . ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు విశ్లేషణ సామర్థ్యం కలిగి యుండాలని ఆయన సూచించారు . సాంకేతిక పరమైన క్లిష్టమైన అంశాలకు సంబంధించి పరిష్కార మార్గాలు అన్వేషించాలని తెలిపారు. దీనితో పాటు సృజనాత్మకత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి లపై దృష్టి సారించాలన్నారు. అలాగే నిపుణలచే కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. సుజీవన్ కుమార్ , అకాడమిక్ డైరెక్టర్ డా. పి. కృష్ణమూర్తి, పరీక్షల నిర్వహణ అధికారి కె. సందీప్ కుమార్, ప్రథమ సంవత్సర ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎన్. రాజేష్ , కార్యక్రమ కో ఆర్డినేటర్ సాయికృష్ణ, వివిధ శాఖల విభాగాధిపతులు , అధ్యాపకులు ప్రథమ సంవత్సర ఇంజనీరింగ్ విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# బోరంచ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన

## పూజలు నిర్వహించిన పులిమామిడి రాజు



**సదాశివపేట, ఆగస్టు 28(జనం సాక్షి) :** పట్టణ పరిధిలోని శ్రీ ఈశ్వర మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పులి మామిడి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, ముఖ్యదేవత ఆవాహనం, యంత్ర ప్రతిష్ట పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగారం, సిద్ధి రాములు, పి ఎమ్ ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రాము, మనోజ్, అఖిల్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరులో ఘనంగా బీరప్ప బోనాలు

## ఒగ్గు కళాకారుల డోలు విన్యాసాలు



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 28 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కురుమ కులస్తుల కుల దైవమైన బీరప్ప, గొల్ల కులస్తుల దైవమైన చౌడలమ్మ దేవతల బోనాల పండుగ బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు బోనమెత్తి ఊరు పురవీధుల నుండి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కొండపాక, కుకునూరు పల్లి, ఆగస్టు,28(జనంసాక్షి):** కుకునూరుపల్లి మండలంలోని కోనాయిపల్లి గ్రామనికి చెందిన ముష్ణం కనకరాజు గౌడ్ బుధవారం మరణించాడు.విషయం తెలుసుకున్న కుకునూరు పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి రూ.5వేలు, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి రూ.6 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి వెంట పిట్ల రమేష్, ముష్ణం ఉపేందర్ గౌడ్, నాయని అంజయ్య, మిట్టపల్లి కృష్ణ, కంచి కరుణాకర్, ముచ్చర్ల నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన కే.వీ.ఆర్



**చేర్యాల (జనంసాక్షి) :** జైల్ నుంచి విడుదలై వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం ఢీల్లోలోని వసంత్ వీహార్ బీఆర్ఎస్ కేంద్ర పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోతి విజయ్ రావు కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. బిజెపి రాజకీయ కక్షల వల్ల లిక్కర్ మాఫియా కేసుతో ఎలాంటి ఆధారాలు లేకున్నా జైలు జీవితం అనుభవించి నేడు కడిగిన ముత్యంలా తిరిగి వచ్చిందని ఆయన అన్నారు.

# కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 28 (జనంసాక్షి ) :** మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేశారు. మొదటగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కి చేరుకోగానే స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి,పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ కాంపౌండ్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి, యాక్సిడెంట్‌కి గురైన ద్విచక్ర, ఫోర్ వీలర్‌లను పరిశీలించారు. నూతన రంగులతో సుందరీకరించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, స్టేషన్లో రికార్డ్స్ తనిఖీ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం ద్వారా మాట్లాడుతూ, యాక్సిడెంట్కు గురైన వాహనాలను వెంటనే బాధితులకు సమాచారం అందించి వాహనాలపై ఉన్న కేసులపై విచారించి కేసులు ముగించాలని, బాధితులు వాహనాలు తీసుకపోలేని పక్షంలో వాహనాలను వేలం పాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. రాబోయే వినాయక చవితి, దుర్గాష్టమి, సందర్భంగా గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా గణేష్ మండపాల వద్ద యూత్, కమిటీలను పిలిచి వాళ్లకు తగిన ఆంక్షలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కోహెడ ఎస్సై అభిలాష్



**కోహెడ ఆగస్టు 28:(జనంసాక్షి ) :** సైబర్ నేరాలు , డ్రగ్స్ బారిన పడి యువత తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోహెడ ఎస్సై అభిలాష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోహెడ ఎస్సై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తప్పుడు మార్గం వైపు చూసి ఆకర్షితులు కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సద్దలోని పల్లిరథోత్సవం

**•జనసంద్రంమధ్యలో ఊరేగిన శ్రీకృష్ణ స్వామి**

**మల్దకల్, ఆగస్టు28(జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు పారు వేటతో బుధవారం ముగిశాయి. లిమం గళవారం రాత్రి 12గంటలకు శ్రీకృష్ణ స్వామిరథోత్సవం అంగరంగ వైభవంగా జనస ంద్రంలో మధ్య జరిగింది.వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని రథోత్స వాన్ని తిలకించారు.ఆలయ చైర్మన్ రామకృష్ణ ఆలయ ఈవో పురేందర్ కుమార్ ఆధ్వ ర్యంలో జరుగగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తండోపతండాలుగా తరలివచ్చి



స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. 11 గంటలకు ఉట్లు కొట్టి రథోత్సవాన్ని లాగించారు. బుధవారము స్వామివారి వద్ద దాసంగాలు పెట్టారు.గ్రామ ప్రజలు గ్రామస్తులు సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా మూశాయి.

## పాటలు పాడుతూ జోరుగా వరినాట్లు వేస్తున్న కూలీలు

**రాజోలి, ఆగస్టు28(జనంసాక్షి):** దేశానికి పట్టేడు అన్నం పెట్టే రైతన్న పంటల సాగులో నిమగ్నమయ్యారు. మండలంలో వరి సాగు జోరుగా కొనసాగుతుంది. గత కొన్నిరోజుల క్రింద వర్షాలు కురవడంతో సుంకేసుల జలాశయానికి, వాగులు వంకలతోపాటు బోరు బావుల కింద ముమ్మరంగా అన్నదాతలు వరినాట్లు వేస్తున్నారు. మండ లంలోని తుమ్మిళ్ల, రాజోలి, తూర్పు గార్లపాడు, పచ్చర్ల మానుదొడ్డి, చిన్న ధన్వడ, పడమటి గార్లపాడు గ్రామాలల్లో వరినాట్లతో పంట పొలాలు పచ్చదనం పరుచుకోగా మరికొన్ని చోట్ల వరి నాట్లు వేస్తూ రైతులు, వ్యవసాయ కూలీలు బిజీగా ఉన్నారు. ఎకరానికి నాటు వేసేందుకు ఆయా గ్రామాల్లో రూ. 7,000 వరకు కూలీ ఇస్తున్నట్టు చెబుతున్నారు. కూలీ



డబ్బుల కంటే మించి అవసరమైతే గుత్తకు ఎక్కువ డబ్బులు మాట్లాడుకొని వడి వడిగా వేగంగా పని చేస్తూ చీకటిపడే వరకు నాట్లు వేసే పనిలో నిమగ్నమవుతున్నారు. రాజోలి మండలం వ్యాప్తంగా 9,400 ఎకరాల్లో పంటలు సాగు చేసే అవకాశమున్నట్లు మండల ఇంచార్జి వ్యవసాయధికారి సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**•సింగిల్ విండో కార్యాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి**

**తాడూర్/నాగర్‌కర్నూల్,జిల్లాబ్యూరో,అగస్టు28(జనంసాక్షి):** రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సింగిల్ విండో కార్యాలయాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని తాడూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సింగిల్ విండో కార్యాలయ నూతన భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతుల



ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పాలక మండలిలు కూడా రైతులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.సింగిల్ విండో కార్యాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

## మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

**•సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అగస్టు28 (జనంసాక్షి):పేద బడుగు బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత పథకాలను ప్రవేశపెట్టడం వాటిని పూర్తిస్థాయిలోఅమలు చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం



జరుగుతుందని, ఇప్పటికే అనేక గ్యారెంటీలకు బడ్జెట్ లో నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునేంద్ర,కావలి శ్రీను, జక్క రాజు ,బచ్చన్న యాదవ్ ,మాజీ వైస్ ఎంపీపీ నిర్మల ,కొండ నాగేష్ ,మాజీ ఎంపీటీసీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు సాధికారత దిశగా ఎదగాలి

**•జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ సహజాది**



**వనపర్తి,ఆగష్టు28(జనంసాక్షి):**అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు. మంగళవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని, ఏ సమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధారపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏమైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని,మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిధిలావస్థలోఉందని సాధ్య మైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవస రం ఉందని ఆర్. ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యా యులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

**•జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులకు దూరం**



రాజోలి, ఆగస్టు 28 (జనంసాక్షి) : వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల డెంగ్యూ, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. కురుస్తున్న వర్షాల వల్ల అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలతో నీరు కలుషితమై అతిసార, దోమల వల్ల మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు అంటుకోనున్నాయి. డెంగ్యూ వైరల్ జ్వరాలు సోకితే చికిత్స కోసం ఖర్చులు చాలా ఎక్కువ. వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల అతిసార, విష జ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇందుకు డ్రైనేజీలు సరిగా లేకపోవడం, పైప్‌లైన్ల లీకేజీల వల్ల నీరు కలుషితం కావడం, వర్షపు నీరు నిల్వ ఉండడం, అపరిశుభ్రమైన పరిసరాలు వంటివి కారణావుతున్నాయి. అధికార యంత్రాంగం దృష్టి పెడితే వ్యాధులను తరిమికొట్టే అవకాశముంది.

**పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టాలి**

వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టాలి. పంచాయితీరాజ్, ఆరో గ్యశాఖల సమన్వ యంతో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించాలి. దోమలు నివా రణకు ఫాగింగ్ మిషన్ ద్వారాపిచికారి చేయించాలి. డ్రైనేజీలు, ఇతర మురుగు కాల్వలను ఎప్ప టికప్పుడు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి. చిన్నపాటి వర్షాలకే వీధుల రోడ్లు చెరువులను తలపిస్తాయి. మంచినీటిని సరఫరా చేసే పైప్‌లైన్లు లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయించాలి. ట్యాంకుల వద్ద ఉన్న మెయిన్ వాల్వులలో చెత్తా చెదారం చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు లేకుండా చూడాలి. పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

### అవగాహన కల్పిస్తున్నాం

సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నాం. పీహెచ్‌సీలలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాం. కలుషితమైన నీరు తాగడం, ఆహా రం తినడం వలన సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. తాజా కూరగాయలతోనే వంటకాలు చేసుకో వాలి. బయట దొరికే తినుబండారాలు, పదార్థాలు తీసుకోవద్దు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

**డా. మధుబాబు, మండల వైద్యధికారి**

# పెద్ద తాండ గ్రామపంచాయతీలో పడకేసిన పారిశుద్ధం

**• గ్రామాల వైపు కన్నెత్తి చూడని ప్రత్యేక అధికారులు**

**• పంచాయతీ కార్యదర్శులు వస్తే వచ్చినట్టు లేకపోతే లేదు**

**అచ్చంపేట ఆగస్టు29(జనంసాక్షి)** మండలములోని 38 గ్రామ పంచాయతీ, వాటికీ అదనంగా 8 ఆమ్లెట్ తండాలు ఉండగా ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు జ్వరంతో మంచం పట్టారు గ్రామాల్లో దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం పడకేసింది.దీంతో గ్రామాలలో దోమలు స్వైర విహారం చేసి ప్రజలను కాటు వేస్తుండడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలు,డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. పలు గ్రామపంచాయతీలో ఫాగింగ్ యంత్రాలు ఉన్న పంచాయతీ కార్యదర్శులు దానిపై దృష్టి పెట్టడం లేదు గ్రామాలలో ఫాగింగ్ చేయడం లేదు గ్రామాలలో ప్రజలు దోమల బారిన పడి డెంగ్యూ మలేరియా విష జ్వరాలతో ప్రైవేటు దావఖానాలుకు పోయి వేల రూపాయలు ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం లేదు. సైడ్ డ్రైన్లు పూడిక తీయకపోవడంతో మురికి వాసన కంపు కొడుతుంది. దీంతో దోమలు పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయి. పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు మంచాలు పట్టి జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్, ఎంపిటిసి ల కాల పరిమితి తీరి పోవడం తో గ్రామ పంచాయతీలకు మండలంలోని గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులను నియ





మించిన వారు తాము నిర్వహిస్తూన్న సొంత శాఖ లో పని ఒత్తిడి ఎక్కువ అవ్వడం వల్ల అక్కడే పరిమితమై నెలలు గడిచిన గ్రామ పంచాయతీలకు పోవడానికి ముఖం చాటిస్తున్నారు. పాలకవర్గం పదవికాలం తీరిపోవడంతో మండల అభివృద్ధి అధికారులు గ్రామాలను సందర్శించకపో వడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆవేదనతో తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మండలం లోని గ్రామాలను సందర్శించి పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్ఆర్ఎస్ సహాయ కేంద్రం

• కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,ఆగస్టు29(జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లను ప్రారంభం చేస్తున్న సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. బ్రహ్మ కూమరి కేంద్ర సందర్శన సందర్భంగా బ్రహ్మ కూమరి సమాజం వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రెడ్డి కి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. బ్రహ్మ కూమరి సమాజం ఎన్నో సేవా కార్యక్రమాలు చెయ్యడాని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు. ఆనంతరం పలు వివాహ వేడుకల్లో గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి పట్టణ వివద మండలాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు . ఆదే విధంగా మైసిగండి మైసమ్మ దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు, మైసిగండి గ్రామంలో బోనాల సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అయన వెంట బాలాజీ సింగ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీ రాములు గౌడ్, పూజారి యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వీరన్నపేట అధ్యక్షుడిగా సూర్న శ్రీకాంత్

• ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 28 : చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సూర్న శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రకటించారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ నిబద్ధత నిజాయితీ గల కార్యకర్తగా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేశారని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షులు శ్రీకాంత్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు కృషిచేసిన జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్ మెన్ కమిటీ జనరల్ సెక్రటరీ మంజ మల్లేశం, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి, మాజీ అధ్యక్షులు బుడిగే శ్రీనివాస్, కీసర నర్సింహులు, గ్రామ ఉపాధ్యక్షులు పొన్నబోయిన కరుణాకర్, నాయకులు ఆరేళ్ల విద్యాసాగర్, గౌండ్ల భాస్కర్, పెద్దింటి మురళి, గౌండ్ల శ్రీశైలం, శిగుళ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి

• తెలంగాణా రైతాంగ సమితి



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు28(జనంసాక్షి):** రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీని గుర్తింప చేయాలని తెలంగాణ రైతాంగ సమితి నాయకులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన ప్రాజెక్టు , జూరాల ప్రాజెక్టు లో 4 టిఎంసి మట్టి ని తీయాలని, పూడిక తీత పనులు ప్రారంభించాలని, షట్టర్లు క్రాస్ డ్రాఫ్టులు మరమత్తులు చెయ్యాలనీ తెలంగాణా రైతాంగ సమితి డిమాండ్ చేసింది.కేంద్ర ప్రభుత్వం 2021 అక్టోబర్ లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తూ వ్రాతపూర్వక హామి ఇచ్చి నేటికీ ఈ హామీ నెరవేర్చ లేదని , కనీస మద్దతు ధర చట్టం చెయ్యాలనీ , రైతులకు ఇచ్చిన అన్ని హామి లను నెరవేర్చాలని, రైతులందరికీ పంట రుణ మాఫీ చేయాలి అని ,బే షరతుగా 2 లక్షల రుణమాఫి చెయ్యాలనీ, కౌలు రైతులును గుర్తించి రైతు భరోసా అందించాలని , భూ సమస్య లను పరిష్కరించి రైతులందరికీ న్యాయం చేయాలని తెలంగాణా రైతాంగ సమితి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గోపాల్, జిల్లా అధ్యక్షులు ఖాజ మహిమెద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న, మల్దకల్ మండల నాయకులు మార్కు, కె. మహేష్, పౌర హక్కుల సంఘం నాయకులు, రైతులు రాముడు, భాస్కర్, డాక్టర్ ప్రేమ్ కుమార్,కో అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, ఆగస్ట్28(జనంసాక్షి):**జిల్లెల్ల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామ పంచాయితీకి చెందిన వెంకట నారాయణ చారి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో వెంకట్ నారాయణ చారి భార్య జ్యోతి కి 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వెంకట్ నారాయణ కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ ,ముత్యాల నరేష్,మాజీ వర్డ్ మెంబెర్ చీకొండ ఆంజనేయులు, చిక్కొండ వెంకటయ్య ,నాప శివ, చిక్కొండ ఆంజనేయులు,చెన్నయ్య నందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ పునః నిర్మాణ గడప ప్రతిష్ట



**పెబ్బేరు, ఆగస్టు28(జనంసాక్షి):**పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో సంస్థానాధీశులు నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరింది గ్రామస్తుల నిర్ణయం మేరకు బుధవారం పూనః నిర్మాణం చేపట్టిన సందర్భాన గడప (దర్వాద) ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు .ఆలయ పూజారులు కౌడీణ్య ,మధు సూదన్ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించినారు. అదే విధంగా పూజ కార్యక్ర మాల్లో పాల్గొన్న బున్యాదిపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ప్రవీణ్ కూతురు చేతుల మీదుగా గుడి నిర్మాణం కోసం కొంత నగదును విరాళంగా అందజేశారని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపారు .గ్రామస్తులతో పాటు, వివిధ గ్రామాలకు చెందిన భక్త బాంధువులు కార్యక్రమాలో బాగస్వాములై నగదు,వస్తు, రూపేణ విరివిగా విరాళాలు అందించాలని కోరారు. స్వామి సేవకు ప్రతి భక్తుడు మనస్ఫూర్తిగా సేవలు అందించాలని అన్నారు. ఈ పూజ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, జయన్న శెట్టి, మాధవుడు, వెంకటేష్ సాగర్, రాములు , అయ్యలు,గోపాల్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, వేణుగోపాల్, మేస్త్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి

• వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి,ఆగష్టు28(జనంసాక్షి):** మాజీ వ్యవ సాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వనపర్తిలోని సంఘం ఫంక్షన్ హాల్‌లో జరిగిన చందాపురం మాజీ ఎంపీ టీసీ సభ్యురాలు పుల్లరి లక్ష్మీ ,సత్యనారా యణ కుమారుడు కృష్ణమోహన్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. వధూ వరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమో హన్ వధూవ రులను ఆశీర్వ దించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడి యా సెల్ జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్, చందాపురం మాజీ సర్పంచు పుల్లరి పరశురాములు, కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొమారి రఘుపతి నాయుడు ,దావత్ ఖాన్ పల్లి నాగన్న ,రమేశ్ చందాపురం కురమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**పెబ్బేరు,ఆగస్టు28(జనంసాక్షి):**ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సమాచారం మేరకు పట్టుకొని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం రాత్రి నుండి పెబ్బేరుకు తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. రాంపూర్ గ్రామానికి చెందిన పుట్టరాజు, టీఎస్ 32,టి 80,65 మార్పు మార్క్ నరేష్ టీఎస్ 32, ఈ 44 65 నెంబర్ గల ట్రాక్టర్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమని, చట్ట పరిధిలో ఉండాలని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా కర్రెమ్మ దేవత ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):**నారాయణపేట జిల్లా కేంద్రంలోని పళ్ల హరిజన వాడలో ప్రతి శ్రావణమాసం లో నిర్వహించే కరెమ్మ దేవత జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి అభిషేకం,అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,దళిత మోర్చా నాయకులు ఆశప్ప,కృష్ణ,బాబు, సంద పొల్ల లక్ష్మణ్, బుల్లెట్ రాజు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి ఆపిరెడ్డి పల్లి రాము తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్వగ్రామంలో ఘన సంబరాలు




**మానవపాడు, ఆగస్టు28(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే.. ఈ క్రమంలో ఆయన తన స్వగ్రామానికి బుధవారం వచ్చిన సందర్భంగా మిత్రులు గ్రామస్తులు సంబరాలు ఘనంగా చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెడుతూ అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక మారుమూల గ్రామం అయినటువంటి మానవపాడు మండల పరిధిలోని పెద్ద పోతులపాడు గ్రామం నుండి ఇదే ఊరిలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుకొని.. ప్రస్తుత రోజుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసినందుకు పెద్ద పోతులపాడు గ్రామంలో.. పెద్దలు బాల్యమిత్రులు ఎస్బిఐ సిబ్బంది అందరూ కలిసి తన స్వగ్రామంలో బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. మన గ్రామము నుండి ఇంతటి అత్యున్నత పదవి చేపట్టడానికి గ్రామస్థాయి నుంచి గ్లోబల్ ప్రపంచ స్థాయికి చేరుతున్నందుకు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవపాడు ఎస్బిఐ మేనేజర్ చైతన్య, అలంపూర్ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ తిరుమలేష్, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు రంజాబి, రామకృష్ణ, మానవపాడు మండల విద్యాధికారి శివప్రసాద్, బాల్య స్నేహితులు వై సోమశేఖర్ రెడ్డి, బి వెంకటేశ్వర్ రెడ్డి, జయ రామిరెడ్డి, బి సోమశేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు బి బాబు రెడ్డి, లోకా రెడ్డి, జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

**•ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**మక్తల్, ఆగస్టు28(జనంసాక్షి):** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ గ్రౌండ్ లో ద్రోణాచార్య స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరారయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఆర్థిక పరిస్థితి బాగో లేని వారికి క్రీడల్లో రాణించేందుకు ఆర్థిక సాయం అందించి, ప్రోత్సహించడానికి మే మెప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవి కుమార్ యాదవ్, జెహెచ్ఎం అనిల్ గౌడ్, రాకేష్ శర్మ, ఫిజికల్ డైరెక్టర్, రాఘవేంద్ర, జగదీష్, పరంజ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

**•జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




**నారాయణపేట జిల్లా బ్యూరో,(జనంసాక్షి):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు మెడికల్ డైరెక్టర్స్ డాక్టర్లకు సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా దోమకాటు జంతువుల మార్పు వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫ్లూ జ్వరం ఏపాటైటిస్ వంటి వ్యాధులు గూర్చి అవగాహన కల్పించాలన్నారు. జ్వర పీడితులు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఆ వ్యక్తికి సంబంధించిన రక్త నమూనాలు పూర్తి సమాచారాన్ని జిల్లా వైద్యశాఖ అధికారులకు లేదా ప్రోగ్రాం అధికారికి అందించాలని ఆదేశించారు. అలాగే జ్వర పీడితుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రాఘవేంద్ర హాస్పిటల్ లో డెంగీ కేసులు ఎన్ని వచ్చాయని అడిగారు. మున్సిపాలిటీ, పంచాయతీలలో వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆసుపత్రి లో స్ప్రే చేయాలన్నారు. డీఎంహెచ్వో ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిని తనిఖీ చేసి వివరాలు పంపాలన్నారు. గీత ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీవర్ సంబంధించిన 16కేసులు నమోదయ్యాయని తెలిపారు. అన్ని ఫీవర్ కేసులు నోటిఫైడ్ చేయాలన్నారు. బాలాజీ హాస్పిటల్ కోస్గిలో ఎన్ని బెడ్స్ ఉన్నాయని కలెక్టర్ అడిగారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి డాక్టర్ శైలజ డాక్టర్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శిఖర కలశం, ధ్వజ స్థంభం బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు



**నారాయణపేట, జిల్లాబ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం లో శిఖర కలశం, ధ్వజ స్థంభ, బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఉదయం యాగశాల ప్రవేశం, ప్రతిష్టాపన హోమం, 11 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయ ధ్వజ స్థంభం, శిఖర కలశం, బొడ్రాయి యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి శీర్వచనం, అనుగ్రహ సందేశం మధ్యాహ్నం మహా నైవేద్యం, మహా మంగళ హారతి అన్నదాన ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ఇంటి ఆడపడుచులు, బంధువులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు అంతర్భాగంగా ఉండాలి

**•ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు**



**కొత్తపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** ఆటలతో విద్యార్థుల ఆరోగ్యం పెంపొందించబడుతుందని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. ఆగష్టు 29 క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధారం నాడు కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత ఉన్నత పాఠశాల ఆవరణలో స్నేహ పూర్వక ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని యావత్తు దేశం అత్యంత శ్రద్ధాసక్తులతో వివిధ క్రీడా పోటీలను నిర్వహించుకోవడం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. జీవితంలో ప్రతీ ఒక్కరికీ ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమన్నారు. ఖోఖో ఆటలో ప్రతిభ చూపిన క్యాతన్ పల్లి, నిడ్జింత క్రీడాకారులను ప్రశంసలతో ముంచెత్తారు. జిల్లా స్థాయిలో కూడా రాణించి పాఠశాల కు మంచి పేరు తీసుకొనిరావాలన్నారు. అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్, విజయ్ రెడ్డి, వేణు గోపాల్, రంగ శ్రీనివాస్, నగేష్, భీమ్సెన్, దేవేంద్రప్ప, ఆనందం, సుజాత, పీడీ కతలప్ప, షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులు కుంటలు కాపాడుటకై హైడ్రా తరహా అథారిటీ ఏర్పాటు చేయాలి

**•సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్**



**హుస్నాబాద్, ఆగస్ట్28, (జనంసాక్షి):** అక్కన్నపేట మండలంలో చెరువులు, కుంటలు కాపాడుటకై హైడ్రా తరహా అథారిటీ ఏర్పాటు చేయాలని సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంతో పాటు సమీపంలోని గ్రామాలలో చెరువులు, కుంటలు శిఖాలలో అక్రమంగా షెడ్లు, బిల్డింగులు నిర్మిస్తున్నారని పక్కనే ఉన్న పట్టా భూమి సర్వేనెంబర్ తో కొనుగోలు చేసి దాన్ని ఆసరాగా తీసుకుని క్రమంగా చెరువులు, కుంటలు శిఖములను కలిపి వేస్తున్నారని ఇలా కోట్లాది రూపాయల విలువైన భూములు అక్రమార్కులు అన్యాక్రాంతం చేసినారని ఆరోపించారు. హద్దులు పాతి నీటి వనరులను కాపాడాల్సిన ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని ఇదంతా ఈ అధికారుల సహకారంతో జరుగుతుందనే అనుమానం ప్రజల్లో ఉందని ఆయన ఆక్రోషం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు అక్రమించి భవనాలు నిర్మించిన వాటిని తొలగించడంతో పాటు సాగుచేస్తున్న భూములను కాపాడాలని అక్రమార్కులు ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# దొంగతనం కేసుల్లో నిందితుడి అరెస్టు



**హుస్నాబాద్, ఆగస్ట్28, (జనంసాక్షి):** హుస్నాబాద్ మండలం పోతారం గ్రామంలో జూన్ నెలలో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి ముందు ఉన్న సెంట్రింగ్ డబ్బాలను దొంగిలించిన ఉప్పు రాజు అనే నిందితున్ని పట్టుకున్నారు. రూ. 16 వేల విలువగల సెంట్రింగ్ బాక్సులను బుధవారం రికవరీ చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ తెలిపారు.

# మహిళపై అత్యాచారం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

**•అలిగే జీవన్ డిమాండ్**



**నాగల్గిద్ద, ఆగస్ట్ 28(జనంసాక్షి):** నారాయణఖేడ్ లో నిన్న అర్ధ రాత్రి సమయంలో మతిస్థిమితం లేని మహిళ పై అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి అలిగే జీవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే విధంగా, మతి స్థిమితం లేని మహిళను, ఎదురు తిరిగి కేకలు వేస్తున్న బలవంతంగా అత్యాచారానికి పాల్పడడం మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే ఆందోళన లు తీవ్రతరం చేస్తామని తెలిపారు.

# ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుండి డాక్టరేట్ పొందిన



**సిద్దిపేటటౌన్, (జనంసాక్షి):** సిద్దిపేట పట్టణం రాంనగర్ కు చెందిన జెజె నవతకు 'ఏ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్ ఆఫ్ సెలెక్ట్ పేమెంట్స్ బ్యాంక్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుండి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ బుధవారం అధికారికంగా పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఆడపిల్లకు చదువెందుకు అనే సామాజిక పరిస్థితుల నుండి తండ్రి జెజె బలేష్ అందించిన ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.కామ్ పూర్తి చేసి యూజీసీ నెట్ లో అర్హత సాధించి అదే ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన వ్యక్తిగా నిలిచారు. ప్రస్తుతం ఆమె సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో అధ్యాప కురాలిగా విధులు నిర్వర్తిస్తు న్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**మెదక్ బ్యూరో,ఆగస్టు28(జనంసాక్షి):** మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఈనెల 7వ తేదీన రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి బీసీ నెంబర్ 1886 కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి 80,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మరియు జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ . ఎస్. మహేందర్ చేతులమీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని వారికి అన్నీ వేళలా అండగా ఉంటామని అన్నారు. అలాగే దుర్గాపతి కుటుంబానికి శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. దుర్గాపతి ఉన్నతాదికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడని అతడి సేవలను ఈ సందర్భంగా కొనియాడినారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# కాట్రేవుపల్లి రోడ్డును బాగుచేయండి

•రైతుల పట్ల ఇటుకబట్టి యజమానులు బెదిరింపు దోరణి మానుకోవాలి



**మఖ్తల్, ఆగస్టు 28 (జనంసాక్షి):**కాట్రేవుపల్లి రొడ్డును బాగుచేయండని గ్రామస్తులు మక్తల్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మక్తల్ నుండి కాట్రేవుపల్లికి వెళ్లవలసిన రహదారికి ఇరువైపుల విచ్చలవిడిగా అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడుస్తున్నాయి. అలాగే ఒండ్రు మట్టి తరలింపు, అధిక లోడు గల ఇటుకలను తరలిస్తున్న కారణంగా కట్రేవుపల్లికి వెళ్లవలసిన రహదారి అత్యంత దారుణంగా గుంతల మయంగా మారిపోయింది. అనేక సందర్భాలలో రైతులు తమ పోలాలకు వెళుతుంటే కింద పడి గాయాల పాలైన వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇటుక బట్టిలకు కనీసం పోలిషన్ బోర్డ్ అనుమతులు కూడ లేవు. విచ్చలవిడిగా అడ్డు అదుపులేకుండా వెలుస్తున్న ఇటుక బట్టీలను అడిగేనాదుడే లేడు.ఇటుక బట్టిల నుండి వెదజల్లుతున్న (పొగ, బూడిద, వేడి) కాలుష్యం కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటపొలలు చేతికి రావడం లేదు. చిన్న పాటి వర్షం వచ్చిన కూడ ఆ రోడ్డుపై మా పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఇదేమిటి అని ఇటుక బట్టి యజమానులను రైతులుగా మేము అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. మా రైతుల జీవితాలతో ఆడుకుంటు రోడ్డును గుంతల మయంగా మార్చిన ఇటుక బట్టి యజమానులపై మరియు అక్రమంగా వేసిన బట్టిలపై విచారణ చేపట్టి, నాల అనుమతి లేకుండా బట్టిలను ఏర్పాటు చేసిన భూములకు రైతుబందు నిపివేసి, గత 5 సంవత్సరాలుగా అక్రమంగా పొందిన రైతు బందును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ మక్తల్ తహసీల్దార్ కి కట్రేవుపల్లి, యార్నగన్ పల్లి, రుద్రసముద్రం, మక్తల్, గొల్లపల్లి శివారు రైతులు కోరుతున్నారు. పై సమస్యలు పరిష్కరించిన యడల సెప్టెంబర్ 04 నుండి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి చిన్న నర్సింహులు, యం నర్సింహులు, రాములు, మదిలేటి, రామ్ మాధవ్, చంద్రశేఖర్, తిరుపతి వెంకటేష్, కథలప్ప, రాజు, తిరుపతి వెంకటప్ప, అంజప్ప, బండారి, కట్రేవుపల్లి, యార్నగాన్ పల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పార్టీలకు అతీతంగా గౌరవించాలి

•కెసిఆర్ ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఎ పార్టీ లో విలీనం కాదు



కల్వకుర్తి, ఆగస్ట్ 28(జనంసాక్షి):భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక రాజకీయ పార్టీ గౌరవించాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అన్ని రకాల చట్టాలను పరిశీలించి డివిజన్ బెంచ్ ఇద్దరు సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు అంగీకారంతో నిన్న షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.దేశానికి సంబందించిన సిబిఐ ఈడి గాని చట్టాలను అతిక్రమించి సుమారు ఆరు నెలలు జైల్లో నిర్బంధించడం ఇది న్యాయానికి విరుద్ధమని తేల్చి చెప్పడం జరిగింది అని ఈ విషయంపై ఈడి సిబిఐ పైన సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఉన్నత విద్య చదివిన మరియు రాజకీయ ప్రమేయమున్న కవిత సాక్షాలను తారుమారు చేసే అవకాశం ఉందనే ఈడి సిబిఐ ఆరోపిస్తూ ఐదు నెలలు జైల్లో వేసి కఠినంగా వ్యవహరించించడం జరిగింది అని మహిళలని ఎక్కువ రోజులు జైల్లో ఉంచొద్దని త్వరగా చార్జీసీట్ వేసి జైలు నుండి విడుదల చేయాలని ఇట్టి విషయాన్నీ జస్టీస్ గవాయి మరియు విశ్వనాథన్ కూడిన ధర్మాసనం వెల్లడించింది అని అన్నారు. చట్టం పట్ల కాంగ్రెస్ నాయుకులకు గని బిజెపి నాయకాలకు అవగాహనా లేదు అని అన్నారు.సుప్రీం ధర్మాసనం ఇచ్చినటువంటి తీర్పును తప్పుపట్టేవిదంగా మాట్లాడడం జరుగుతుంది అని ఈ కాంగ్రెస్ నాయకులూ ఎ విదంగా ఆరోపణ చేస్తున్నారు అంటే బీజేపీ టిఆర్ఎస్ కుమ్మక్కయింది రెండు పార్టీలకు లోపాయకారి ఒప్పందం కుదిరింది అందువల్లనే కవితకు బెయిల్ వచ్చిందని అని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటైంది అని అందువల్లనే బెయిల్ వచ్చిందని అంటున్నారని దీనివల్ల భారత ప్రజానీకం ప్రజాస్వామ్యమంటే ఏంది చట్టాలంటే గౌరవం లేదని చట్టాల యొక్క విధివిధానాలేంటని ఈ బీజేపీ కాంగ్రెస్ పార్టీల విధానాలు భారతదేశ ప్రజలు చీదరించుకుంటున్నారు అని అన్నారు.న్యాయమూర్తులకు కోర్టులకు న్యాయ పరమైన అధికారాలున్నాయి అని తెలిపారు.తప్పులుచేసిన వారిని శిక్షించే అధికారము న్యాయమూర్తులకు వుంది అని ఇలాంటి అవాకులు చవాకులు మట్లాడే కాంగ్రెస్ బిజెపి నాయకుల ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తున్నాం అని అన్నారు. అగౌరవంగా మాట్లాడిన కాంగ్రెస్ బిజెపి ని దేశ ప్రజలు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కానీ నమ్మే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, జిలేళ్ళ మాజీ ఉప సర్పంచ్ గుమ్మ కొండా రాజు,మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి ప్రధాన కార్యదర్శి డొక్కు లింగం, టిఆర్ఎస్ పార్టీ జిల్లెల్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ముత్యాల రమేష్, మాజీ వార్డు సభ్యులు చిక్కొండ ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మకొండ ఆనంద్, శీను శేఖర్ బాలరాజు, వెంకటయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో చిన్నారి సహస్రరెడ్డి నైపుణ్యం

•అభినందించిన సెయింట్ ఆంథోనీ ప్రిన్సిపాల్



సంగారెడ్డి ప్రతినిధి ,ఆగస్టు28(జనంసాక్షి) సదాశివపేట సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్నచిన్నారి మేకల సహస్ర రెడ్డి సంగారెడ్డిలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కూచిపూడి నృత్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గుర్తింపు పొందడం అభినందనీయమని ప్రిన్సిపాల్ ఆనంద్ ప్రశాంత్ రెడ్డి అన్నారు. నటరాజ స్ఫూర్తి డాన్స్ అకాడమీ (కూచిపూడి) నాట్య గురువు జ్యోతి కులకర్ణి శిక్షణలో 131 మంది విద్యార్థులతో కలిసి నిరంతరాయంగా 9.05 నిమిషాల పలుకే బంగారం మాయేనా అనే రామదాసు కీర్తనతో ఆ శ్రీ రామచంద్రునికి నృత్యార్చన చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ అందజేసిన యోగ్యతా పత్రాన్ని ప్రిన్సిపాల్ బుధవారం నాడు పాఠశాల వేదికపై సహస్ర రెడ్డికి అందించి చిన్నారి కృషిని అభినందించారు.

## ప్రమాదకర విద్యుత్ తీగలకు మరమత్తులు



**న్యాల్ కల్, ఆగస్టు28,(జనంసాక్షి):** ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షం కురిసిందంటే చాలు విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి తరచుగా మంటలు ఏర్పడడంతో కాలనీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యేవారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడేది. మండల కేంద్రమైన న్యాల్ కల్ లోని శ్రీ వీరహనుమాన్ మందిర సమీపం, పీరీల దర్గా దారిన గల స్తంభాలకు తీగలకు మరమ్మత్తులు చేపట్టడంతో కాలనీ వాసులకు విద్యుత్ ప్రమాదం నుండి ఉపశమనం లభించింది. స్థానిక విద్యుత్ అధికారి జగనాథ్ పర్యవేక్షణలో మరమ్మత్తులు చేపట్టారు. ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టడం పట్ల స్థానిక కాలినీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఓటర్ ఐడి కార్డు లో తప్పొప్పులను సరిచేసుకోండి

•బాలనగర్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**బాలానగర్,ఆగస్టు28(జనంసాక్షి):**బాలానగర్ మండలంలోని ప్రజలు ఎవరికైనా ఓటర్ ఐడి కార్డులో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకునేందుకు వీలు కల్పించబడిందని బాలానగర్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన జనం సాక్షి తో మాట్లాడుతూ ఓటర్ లిస్టు సర్వేలో భాగంగా కార్డులో తప్పప్పుల సవరణ చేసుకునేందుకు అంగన్వాడీలు ఇంటింటి సర్వే చేపట్టారని తెలిపారు . ఈ సర్వేలో ఓటర్ కార్డు ఫోటో అప్డేట్ చేసుకోవడం, జెండర్ అప్డేట్, పేర్లు తప్పుగా నమోదు చేయబడి ఉంటే అవి కూడా ఈ ఇంటింటి సర్వేలో సరి చేసుకోవచ్చని ఆన్నారు . అలాగే ఓటర్ లిస్టును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఏ ఒక్క ఫ్యామిలీ మెంబర్ ఇతర సెక్షన్ (వార్డులో) ఉండకుండా అందరివి ఒకే సెక్షన్ లో (వార్డులో) ఉండే విధంగా ఆదేశాలు ఉన్నాయని , అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేరు కొన్నారు . ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి కోరారు .

## బొడ్రాయి మహాద్వారా నిర్మాణానికి భూమి పూజ



**కృష్ణ. ఆగస్టు 28(జనంసాక్షి):** కృష్ణ మండలం కేంద్రములోని కృష్ణ గ్రామంలో బొడ్డరాయి, (నాభిశిల) మహాద్వారాం నిర్మాణానికి భూమి పూజలు వేద పండితుల గిరిజోషి చారి, సునీల్ భట్ మంత్రాలతో ఆధ్వర్యంలో గ్రామస్థులు కలిసి బుధువారం చేశారు.గ్రాము పుట్టి నూటామ్ముపై సం,, అయినా గ్రామంలో బొడ్డరాయి లేకపోవడముతో వేద పండితులు ఆదేశాల మేరకు గ్రామస్థులు (నాబిశిలా) బొడ్డరాయి, మహాద్వారాం నిర్మాణనికి పునుకున్నట్లు గ్రామ పెద్దలు అమర్ కుమార్ దీక్షత్, జయ ప్రకాశ్, నారాయణ భట్ అన్నారు.ఈ కార్యక్రమంలో శంకరప్ప, నాగేంద్ర, కృష్ణ, సంగప్ప గౌడ, జగనాథ్ నాయక, శివశంకర్, తిమ్మాన, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ ఏ పార్టీలో విలీనం కాదు

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆగస్టు 28 (జనం సాక్షి)**భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక రాజకీయ పార్టీ గౌరవించాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అన్ని రకాల చట్టాలను పరిశీలించి డివిజన్ బెంచ్ ఇద్దరు సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు అంగీకారంతో నిన్న షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.దేశానికి సంబందించిన సిబిఐ ఈడి గాని చట్టాలను అతిక్రమించి సుమారు ఆరు నెలలు జైల్లో నిర్బంధించడం ఇది న్యాయానికి విరుద్ధమని తేల్చి చెప్పడం జరిగింది అని ఈ విషయంపై ఈడి సిబిఐ పైన సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఉన్నత విద్య చదివిన మరియు రాజకీయ ప్రమేయమున్న కవిత సాక్షాలను తారుమారు చేసే అవకాశం ఉందనే ఈడి సిబిఐ ఆరోపిస్తూ ఐదు నెలలు జైల్లో వేసి కఠినంగా వ్యవహరించించడం జరిగింది అని మహిళలని ఎక్కువ రోజులు జైల్లో ఉంచొద్దని త్వరగా చార్జిసీట్ వేసి జైలు నుండి విడుదల చేయాలని ఇట్టి విషయాన్నీ జస్టిస్ గవాయి మరియు విశ్వనాథన్ కూడిన ధర్మాసనం వెల్లడించింది అని అన్నారు. చట్టం పట్ల కాంగ్రెస్ నాయుకులకు గని బిజెపి నాయకాలకు అవగాహనా లేదు అని అన్నారు.సుప్రీం ధర్మాసనం ఇచ్చినటువంటి తీర్పును తప్పుపట్టేవిదంగా మాట్లాడడం జరుగుతుంది అని ఈ కాంగ్రెస్ నాయకులూ ఎ విదంగా ఆరోపణ చేస్తున్నారు అంటే బీజేపీ టిఆర్ఎస్ కుమ్మక్కయింది రెండు పార్టీలకు లోపాయకారి ఒప్పందం కుదిరింది అందువల్లనే కవితకు బెయిల్ వచ్చిందని అని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటైంది అని అందువల్లనే బెయిల్ వచ్చిందని అంటున్నారని దీనివల్ల భారత ప్రజానీకం ప్రజాస్వామ్యమంటే ఏంది చట్టాలంటే గౌరవం లేదని చట్టాల యొక్క విధివిధానాలేంటని ఈ బీజేపీ కాంగ్రెస్ పార్టీల విధానాలు భారతదేశ ప్రజలు చీదరించుకుంటున్నారు అని అన్నారు.న్యాయమూర్తులకు కోర్టులకు న్యాయ పరమైన అధికారాలున్నాయి అని తెలిపారు.తప్పులుచేసిన వారిని శిక్షించే అధికారము న్యాయమూర్తులకు వుంది అని ఇలాంటి అవాకులు చవాకులు మట్లాడే కాంగ్రెస్ బిజెపి నాయకుల ప్రజల్లో విశ్వాసం కోల్పో యిం దని సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తున్నాం అని అన్నారు. అగౌరవంగా మాట్లాడిన కాంగ్రెస్ బిజెపి ని దేశ ప్రజలు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కానీ నమ్మే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, జిలేళ్ళ మాజీ ఉప సర్పంచ్ గుమ్మ కొండా రాజు. మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి ప్రధాన కార్యదర్శి డొక్కు లింగం, టిఆర్ఎస్ పార్టీ జిల్లెల్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ముత్యాల రమేష్, మాజీ వార్డు సభ్యులు చిక్కొండ ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మకొండ ఆనంద్, వెంకటయ్య,మల్లయ్య,తదితరులుపాల్గొన్నారు.

# యజ్ఞం యాగాలతోనే ముక్తికి మార్గం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**యజ్ఞం యాగాలు చేయడం వలన సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగ పండి దేశం సుభిక్షంగా ఉంటుందని, ముఖ్యంగా వాయు జల కాలుష్య నివారణకు దోహద పడుతుందని యజ్ఞం చేయడం వలన అన్ని విధాలదేశం సుభిక్షంగా ఉంటుందని ఆర్యాసమాజ్ ప్రతినిధి సభ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు విఠల్ రావ్ ఆర్య అన్నారు. శ్రావణవేద ప్రచారోత్సవాల్లో భాగంగా పట్టణం లోని ఆర్య సమాజ మందిరంలో 3రోజుల పాటు జరిగిన శ్రావణ మహా యజ్ఞం వేద ప్రచారకులు పండిట్ ప్రియదత్ శాస్త్రి మంత్రచ్చారణాలతో 3గంటపాటు నిర్వహించారు అనంతరం అన్నదానం నిర్వహించారు ఇకార్యక్రమంలో ఆర్యాసమాజ్ మంత్రి నాగమ్మ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కిషన్,ఎస్సై వెంకటేశ్వర్లు డాక్టర్ గీత విశ్వనాథ్ ప్రధానోపాధ్యాయులు కె నారాయణ ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్ నగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**మహబూబ్ నగర్ ఆగస్టు 28 (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారము కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకల్లో భాగంగా రామ్ మందిరం , పద్మావతి కాలనీ శ్రీ మహావిష్ణు అవతారమైన కృష్ణ భగవానుడికి, కళాషాభిషేకం, శుద్దోదక స్నాపన ,తులసీదళ పూల, అర్చన ,విష్ణు సహహ నామ పారాయణ, అలంకరణ ,నిరవధిక దర్శనం, ప్రసాద వితరణ, అనంతరం కృష్ణాష్టమి రథోత్సవం మురళీకృష్ణ మందిరం నుండి పద్మావతి కాలనీ ముఖద్వారం వరకు కొనసాగింది. కమాన్ దగ్గర ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోజా తిరుమల వెంకటేష్ , శెట్టి చంద్రశేఖర్ ,కొప్పుల శ్రీనివాస్ , విజయ రెడ్డి , సుభాష్ యువకులు , మహిళలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలి

## జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (జనం సాక్షి**వసతిగృహాలలోవిద్యార్థులకునాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం సంగారెడ్డి జిల్లామునిపల్లి మండల పరిధిలో ని బుదేరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం, లింగంపల్లి గురుకుల పాఠశాలలను ట్రైనీ కలెక్టరు మనోజ్ కుమార్ తో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అలాగే వసతి గృహాలలో పరిశుభ్రత పాటిం చాలని నిర్వాహకులకు సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని తెలిపారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. అనంతరం లింగంపల్లిగురుకుల పాఠశాల లో విద్యార్థులు నిద్రించే గదులను, మరుగుదొడ్లను, భోజనశాలను పరిశీ లించారు. విద్యార్థులతో కలిసి విద్యాధికారి దశరథ్ ఉన్నారు.

# ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదవాలి

## ఎం ఏ రషీద్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష సాధనకు కష్టపడి చదవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ అధికారి ఎం.ఏ.రషీద్ అన్నారు. బుధవారం తెలంగాణ మైనారిటీ స్కూల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం విరివిగా మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ ఖాన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ టిప్పర్లను నిరోధించాలి

## టిప్పర్ల ముందు గ్రామస్తుల నిరసన



**లింగాల ఆగస్టు 28( జనం సాక్షి)** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలో తమ గ్రామాల మీదుగా ఓవర్ లోడ్ కంకర టిప్పర్లు అతి వేగంగా వెళుతూ గ్రామంలోని రోడ్లను ప్రజలను భయాందోళన గురిచేస్తున్నాయని వెంటనే మా గ్రామాల మీదుగా వెళ్లే ఓవర్ లోడ్ టిప్పర్లను నిలిపివేసి వేరే విధంగా మళ్లించాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని కోమటికుంట గ్రామ ప్రజలు టిప్పర్ల ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మాడాపూర్ గ్రామ పరిధిలోని గుట్ట నుండి కంకరను టిప్పర్లు ఓవర్ లోడ్ తో తమ గ్రామం మీదుగా పెద్దకొత్తపల్లి కి వెళ్తున్నాయని టిప్పర్లు అతివేగంతో వెళ్లడం వల్ల గ్రామంలోని రోడ్లు పాడవడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిత్యం మేము భయాందోళనకు గురి అవుతున్నామని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామం మీదుగా కాకుండా వేరే రూట్ లో ఈ ఓవర్ లోడు టిప్పర్లు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివాజీ కృష్ణ చెన్నయ్య రాముడు నరేష్ కురుమయ్య అక్బర్ హుస్సేన్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# కృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతం



**నారాయణపేట జిల్లాప్రతినిధి (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో చౌక్ బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతం అయ్యాయని మిత్ర మండలి సభ్యుడు సిద్ది వెంకట్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు.హిందూ సంస్కృతిని ప్రతిబింబిం చే విధంగా ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ సంఘాలకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.గొల్ల భామలు చిన్ని కృష్ణుని వేశాధారణలు వేసి అలరించిన చిన్నారులను అభినందించారు.

# వనపర్తి ఐకాన్ చుట్టూ ఉన్న ఫ్లెక్సీలు తొలగించాలి

## బీఆర్ఎస్ నేత నందిమల్ల అశోక్




**వనపర్తి,ఆగష్టు28( జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రానికి ఐకాన్ గా ఉన్న రాజా గారి బంగ్లా ఎదుట ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు .పట్టణ నడిబొడ్డున ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన రాజా గారి బంగ్లాకు ఇరువైపుల ఛత్రపతి శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలతో పాటు ఆహ్లాదకరమైన పార్కు ఉన్నదని, అయితే పలు రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్థులు భారీ కటౌట్లు ఫ్లెక్సీలను పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతేగాకుండా బైకులు, ఆటోలు, కార్లు తదితర వాహనాలను ఇబ్బడి ముబ్బడిగా పార్కింగ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజల రాకపోకలకు ఇక్కట్లు కలిగిస్తున్న వారిని పోలీసులు మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు ఉంటున్నారని అన్నారు. వనపర్తి ప్రజలు మాజీ మంత్రి సింగిరెడ్డికి ఐదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే అసెంబ్లీ నియోజక వర్గాన్ని ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేశారని కొనియాడారు. కనీవినీ ఎరుగని రీతిలో రోడ్ల విస్తరణ,శిధిలమైన చెరువుల సుందరీకరణ, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఏకో పార్కుతో పాటు రోడ్ల వెంట గ్రీనరీ, పార్కుల అభివృద్ధి లాంటి పనులు చేయించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత నిరంజన్ రెడ్డిదని అన్నారు.కాబట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రదేశంలో ఏటువంటి ఫ్లెక్సీలుగాని, పార్కింగ్ గాని,వ్యాపారాలు గాని చేయకుండా చర్యలు తీసుకొని ఈ ఐకాన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.